




ఎన్నారై అకాడమీ వద్ద స్వాగత తోరణం, ఎస్పీతో మాట్లాడుతున్న ఎన్నారై అకాడమీ కార్యదర్శి డాక్టర్ నర్సరాజు

# కలాం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

**చినకాకాని (గ్రామీణమంగళగిరి), న్యూస్‌టుడే:** మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం మండంలోని చినకాకాని ఎన్నారై అకాడమీకి సోమవారం రానున్నారు. ఈనేపథ్యంలో ఎన్నారై అకాడమీ ప్రాంగణాన్ని, కలాం బస చేసే అతిథిగృహాన్ని, భోజనశాలను, కాజలో చిన్మయ విజయ అనాథ బాలల ఆశ్రమాన్ని జిల్లా ఎస్పీ శంఖబ్రతబాగ్చీ, అదనపు ఎస్పీ నారాయణనాయక్, రూరల్ డీఎస్పీ అన్నపూర్ణరెడ్డితో కలిసి ఆదివారం పరిశీలించారు. ఎన్నారై అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ ముక్కామల అప్పారావు, కార్యదర్శి డాక్టర్ మంతెన నర్సరాజు ఎన్నారై అకాడమీలో జరిగే కార్యక్రమాలను ఎస్పీకి వివరించారు. సాయంత్రం ఆరు గంటలకు కలాం ఎన్నారై అకాడమీకి విచ్చేస్తారు. 2004-2005 బ్యాచ్ వైద్య విద్యార్థులకు డిగ్రీ పట్టాలను కలాం ప్రదానం చేస్తారని తెలిపారు. ఎన్నారై అకాడమీలో ప్రతి గేటు వద్ద పోలీసు బందోబస్తు ఉంటుందని, పోలీసులతో పాటు అకాడమీ సిబ్బందిని కూడా ఏర్పాటుచేయాలని ఎస్పీ తెలిపారు. ప్రస్తుతం ఉన్న లైటింగ్‌ను మరింత పెంచాలని సూచించారు. సభాప్రాంగణానికి వచ్చే ఎన్నారై వైద్య కళాశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, డైరెక్టర్లు, సిబ్బందికి తప్పనిసరిగా గుర్తింపు కార్డులు ఉండాలని పేర్కొన్నారు. ఎన్నారై అకాడమీ డైరక్టర్ డాక్టర్ ముక్కామల సుమతి, సీఐలు నాగేశ్వరరావు (మంగళగిరి), బాలాజి (అమరావతి), దుర్గాప్రసాద్ (గుంటూరు రూరల్), మంగళగిరి రూరల్ ఎస్.ఐ ఎం. మధుసూదనరావు పాల్గొన్నారు.

**అలసత్వం వహిస్తే చర్యలు:** బందోబస్తు విధులను పోలీసులు సక్రమంగా నిర్వహించాలని డీఎస్పీ అన్నపూర్ణ సిబ్బందిని ఆదేశించారు. చినకాకానిలోని కలాం పర్యటన సందర్భంగా సబ్ డివిజన్‌లోని పోలీసు సిబ్బందితో ఆదివారం సమావేశమయ్యారు. డీఎస్పీ మాట్లాడుతూ బందోబస్తు విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కేటాయించిన స్థానాల్లో కచ్చితంగా సిబ్బంది ఉండాలని స్పష్టం చేశారు. వీఐపీ కాన్వాయ్ వస్తున్న సమయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సీఐలు నాగేశ్వరరావు, దుర్గాప్రసాద్, బాలాజీ, ఎస్.ఐ.లు, ఏ.ఎస్.ఐలు, సిబ్బంది పాల్గొన్నారు. సమావేశం నలుగురు సీఐలు, 30 మంది ఎస్.ఐ.లు, 60 మంది హెడ్ కానిస్టేబుళ్ళు, 170 మంది కానిస్టేబుళ్ళ బందోబస్తు విధులు నిర్వహిస్తున్నట్లు డీఎస్పీ చెప్పారు.

## కార్యక్రమాల వివరాలు

విజయవాడ నుంచి సోమవారం సాయంత్రం ఆరు గంటలకు ఎన్నారై అకాడమీలో అతిథిగృహానికి చేరుకుంటారు. సాయంత్రం 6.30 గంటలకు కాన్వకేషన్ సభాప్రాంగణానికి వస్తారు. ఎన్నారై వైద్యవిద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. అనంతరం 135 మంది విద్యార్థులకు డిగ్రీ పట్టాలు అందజేస్తారు. మంగళవారం ఉదయం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎన్నారై అకాడమీలో జాతీయ పతాకాన్ని డాక్టర్ అబ్దుల్ కలాం ఎగురవేస్తారు. అనంతరం మొక్కను నాటుతారు. అక్కడినుంచి కాజలో చిన్మయ విజయ అనాథ బాలల ఆశ్రమానికి వెళతారు. అక్కడ 45 నిముషాల పాటు బాలలతో మాట్లాడతారని కళాశాల కార్యదర్శి డాక్టరు మంతెన నర్సరాజు వివరించారు.